
RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 495 శుక్రవారం 18 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



# రిజర్వేషన్లపై ఉత్కంఠ

## జెడ్పీ, ఎంపీపీ స్థానాలపై స్పష్టత,

## ఐదు విడతల్లో ఎన్నికలు ఈసీ ప్రణాళికలు

## ఆర్డినెన్స్ చుట్టూ న్యాయ సవాళ్లు

### బీసీ రిజర్వేషన్ల వివాదం

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం సిద్ధం చేసి ఇప్పటికే గవర్నర్‌కు పంపింది. గవర్నర్ ఆమోదం లభించిన వెంటనే రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు అధికారికంగా తెరలేవనుంది.అయితే, ఈ ఆర్డినెన్స్ న్యాయస్థానాల్లో నిలబడుతుందా? అన్న అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, రిజర్వేషన్లు 50% దాటకూడదు అనే నిబంధన స్పష్టంగా ఉంది. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కోవచ్చని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి, పార్లమెంటు ఆమోదం పొందితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యమని మరికొందరు వాదిస్తున్నారు.

**నిజామాబాద్, జూలై 17, :** తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని జిల్లా పరిషత్ , మండల పరిషత్ స్థానాలపై తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేస్తూ బుధవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ సిబ్బందిని ఆదేశించగా, ఎన్నికల సంఘం సైతం షెడ్యూల్ విడుదలకు సన్నద్ధమవుతోంది. హైకోర్టు ఆదేశాలతో సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**స్థానాల ఖరారు: ఎన్నికల ముంగిట స్పష్టత**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ గణాంకాల ప్రకటనతో స్థానిక ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. పంచాయితీ రాజ్ శాఖకు ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

మిగతా 2లో

# ఈసీ బీజేపీ ఎలక్షన్ చోర్ బ్రాంచ్

**ఓట్లను దొంగిలిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు**

**ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం**

**బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై దుమారం**

**"అనర్హుల తొలగింపు కోసమే": ఈసీ వివరణ**

**దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ అమలుకు ఈసీ సన్నద్ధం**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈసీ బీజేపీకి పక్షపాతంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతపై అనుమానం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, ఈసీ "ఎలక్షన్ కమిషన్"లా కాకుండా పూర్తిగా "బీజేపీ ఎలక్షన్ చోర్ బ్రాంచ్"గా మారిపోయిందని తీవ్రంగా విమర్శించారు.

2

# నిమిషకు అన్ని విధాలా సాయం




**మిత్రదేశాలతో మాట్లాడుతున్నాం**

**రెండు కుటుంబాల మధ్య రాజీ యత్నం: భారత విదేశాంగ శాఖ**


కేరళ నర్స్ నిమిష ప్రియ వ్యవహారం సున్నితమైన అంశమని కేంద్రం తెలిపింది. నిమిష ప్రియ కేసులో పరిష్కారం కోసం యెమెన్ అధికార వర్గాలతోపాటు స్నేహపూర్వక దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది.

# నిర్లక్ష్యమే కారణం

**ఆర్సీబీ యాజమాన్యం సమాచారం ఇచ్చింది...**

**ముందస్తు అనుమతి తీసుకోలేదు**

**చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు నివేదిక**



2

# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుంది

**కేసీఆర్ కుటుంబంలో అంతర్గత పోరు**

**"కేదార్‌తో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు**

**కేదార్ మరణంపై తన వద్ద పూర్తి నివేదిక అవసరమైనప్పుడు బయటపెడతాం**

**హైకోర్టు పర్యవేక్షణలో ఫోన్ ట్యాపింగ్, ఈడీ విచారణలు**

**బీసీ, ముస్లిం రిజర్వేషన్లపై మాకు వ్యూహం ఉంది**

**రాష్ట్ర ప్రగతికి కేసీఆర్ సూచనలను స్వాగతిస్తాం: సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఢిల్లీ పర్యటనలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోంది" అని తీవ్ర ఆరోపణలు చేశారు. కేటీఆర్ డ్రగ్స్ వ్యవహారం, కుటుంబ కలహాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తూనే, రాష్ట్ర ప్రగతి కోసం కేసీఆర్ ప్రతిపక్ష నేతగా సూచనలు చేయాలని ఆహ్వానించారు. కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన డ్రగ్స్ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. "కేదార్‌తో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు" అని రేవంత్ రెడ్డి సంచలనం సృష్టించారు. కేదార్ మరణంపై తన వద్ద పూర్తి నివేదిక ఉందని, అవసరమైనప్పుడు దాన్ని బయటపెడతామని స్పష్టం చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో కూడా చర్చకు తాను సిద్ధమేనని, అయితే ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌తో మాత్రమే చర్చిస్తానని, కేటీఆర్‌తో కాదని తేల్చిచెప్పారు. డ్రగ్స్‌లో "కాక్‌టెయిల్" అన్న పదం వినడం ఇదే మొదటిసారని "కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుంది!" ఆయన వ్యంగ్యంగా

మిగతా 2లో

# 400 కోట్ల అక్రమాస్తులు!

**నీటిపారుదల శాఖలో భారీ కుంభకోణం**

**మురళీధరరావు అరెస్ట్‌తో వెలుగులోకి సంచలన నిజాలు**

**హైదరాబాద్, జూలై 17,** అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నీటిపారుదల శాఖలో రిటైర్డ్ ఇంజినీర్-ఇన్-చీఫ్ మురళీధరరావును అరెస్టు చేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై ఏకకాలంలో పది చోట్ల సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో కోట్లాది రూపాయల అక్రమాస్తులు వెలుగు చూశాయి, ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**ఆస్తుల చిట్టా చూస్తే కళ్లు తిరగాల్సిందే: 400 కోట్లకు పైగా అంచనా**

ఏసీబీ అధికారులు అంచనా ప్రకారం, మురళీధరరావు ఆస్తుల విలువ ?400 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని తేలింది. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో ఈ భారీ అక్రమార్జన బయటపడింది. స్వాధీనం చేసుకున్న ఆస్తుల్లో హైదరాబాద్‌లో విలువైన భూములు, ఇంటి స్థలాలతో పాటు ఒక పవర్ ప్రాజెక్టు, ఖరీదైన ఫ్లాట్లు, విల్లాలు, భారీగా బంగారం, వెండి ఆభరణాలు ఉన్నాయి. ఇంకా బ్యాంక్ లాకర్లను తెరవాల్సి ఉంది, అవి తెరిస్తే మరింత ఆస్తులు బయటపడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

బయటపడ్డ కీలక ఆస్తులు: ఎక్కడెక్కడ ఏమేమి ఉన్నాయి?

**సోదాల్లో వెలుగు చూసిన కొన్ని ముఖ్యమైన ఆస్తుల వివరాలు ఇక్కడ ఉన్నాయి:**

హైదరాబాద్‌లోని మోకిలాలో: 6,500 చదరపు గజాల స్థలం.

హైదరాబాద్ శివార్లలో: 11 ఎకరాల సాగు భూమి.

జహీరాబాద్‌లో: 2 కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టు.

బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, కోకాపేట, బేగంపేట్‌లో: నాలుగు ఫ్లాట్లు, నాలుగు ఇంటి స్థలాలు.

వరంగల్, కోదాడ ప్రాంతంలో: అపార్ట్‌మెంట్లు.

కొండాపూర్‌లో: ఖరీదైన విల్లా.

కస్టడీకి తీసుకుని విచారించే అవకాశం: మరిన్ని అక్రమాలు బయటపడతాయా?

కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన మురళీధరరావు ఈఎన్సీగా పదవీ విరమణ చేశారు. పదమూడేళ్ల పాటు నీటిపారుదల

మిగతా 2లో

# సీఎంను కోర్టుకీడుస్తా

**ఆధారాలుంటే చూపండి, లేదంటే క్షమాపణ చెప్పండి**

**డ్రగ్స్ ఆరోపణలపై కేటీఆర్ ఫైర్**

**హైదరాబాద్‌లో దమ్ములేక పారిపోయి...ఢిల్లీ చిట్‌చాట్**

**నిరాధార ఆరోపణలకు తగిన మూల్యం తప్పదు!**

**మర్యాద హద్దులు దాటి ఆరోపణలు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



2

## నిమిషకు అన్ని విధాలా సాయం

ఢిల్లీ: భారత్‌కు చెందిన నర్సు నిమిష ప్రియకు బుధవారం (జులై 16న) యెమన్‌లో విధించాల్సిన మరణశిక్ష వాయిదా పడిందని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. తాము నిరంతరం జరుపుతున్న దౌత్యం వల్లే ఇది సాధ్యమైందని తెలిపింది. నిమిష ప్రియ కుటుంబానికి, యెమన్‌కు చెందిన బాధిత కుటుంబానికి మధ్య పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు జరుపుతున్న చర్చల వల్లే మరణశిక్ష విధింపును వాయిదా వేశారని పేర్కొంది. గురువారం దిల్లీలో విలేకరుల సమావేశంలో ఈ వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఇది సున్నితమైన అంశమని, నిమిష ప్రియ కుటుంబానికి భారత్ అన్ని రకాల చేయూతను అందిస్తోందన్నారు. న్యాయవాది ద్వారా న్యాయ సహాయాన్ని అందించడంతో పాటు అక్కడి అధికార యంత్రాంగం, నిమిష ప్రియ కుటుంబీకులతో భారత రాయబార కార్యాలయ సిబ్బంది నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ అంశంపై యెమన్‌కు సన్నిహితంగా ఉండే కొన్ని మిత్రదేశాలతోనూ సమన్వయం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిమిష ప్రియ మరణశిక్ష వాయిదా పడటంలో కేరళకు చెందిన గ్రాండ్ ముఫ్తీ షేక్ అబూబక్ర్ అహ్మద్ కాంతాపురం పాత్ర ఉందా అని విలేకరులు ప్రశ్నించగా, దీనిపై తనకు సమాచారమేదీ లేదని రణధీర్ జైస్వాల్ తెలిపారు.

## కేసీఆర్ కుటుంబం

## కడుపు నిండా విషం పెట్టుకుంది

వ్యాఖ్యానించారు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది తాను కాదని, కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ కుటుంబంలో నెలకొన్న అంతర్గత విభేదాలపై కూడా రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. “ప్రతిపక్ష నేత పదవి ఇవ్వాలని కేటీఆర్ అడుగుతున్నారు. అయితే కేసీఆర్ అందుకు అంగీకరించడం లేదు” అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సొంత వివాదాలతోనే కేసీఆర్ కుటుంబానికి సరిపోతోందని, కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ రాజకీయాలపై కూడా రేవంత్ రెడ్డి విమర్శలు ఎక్కుపెట్టారు. “కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్తారు. ఫామ్‌హౌసులకు వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?” అని నిలదీశారు. హైదరాబాద్‌లో ఏపీ మంత్రి లోకేశ్‌ను కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారని కూడా ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తగిన సూచనలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. “ఆయన ఇచ్చిన సూచనలను స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది” అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చని, రాష్ట్రం కోసం కేసీఆర్ పని చేస్తానంటే ఎవరూ అడ్డుకోరని అన్నారు. తెలంగాణలో రెండున్నర సంవత్సరాల్లో లక్ష ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ మినహా పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని గుర్తు చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం త్వరలో మహారాష్ట్రలో పర్యటిస్తానని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కేవలం లేఖలు రాయడం కాదని, ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. కిషన్ రెడ్డితో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధించాలనే ప్రతిపాదన ఉందని పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ విచారణ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారని పేర్కొన్నారు. ప్రభాకర్‌రావుని రప్పించడంలో కేంద్రం ఏడాదిన్నర ఆలస్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర దర్యాప్తులో ఏమైనా తప్పులుంటే ఎత్తి చూపాలని కిషన్ రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుందని, ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదని ప్రశ్నిస్తూ, దీనిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై తమకు ఒక వ్యూహం ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. 2018లో కేసీఆర్ పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు చేసి 50 శాతం రిజర్వేషన్లు వద్దని చట్టంలో మార్పులు చేశారని, 2014 ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారని గుర్తు చేశారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని, దీనిపై అవగాహన లేకుండా చాలామంది మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయని, ముస్లింలకు బీసీ–ఈ గ్రూపులో రిజర్వేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, యూపీ, మహారాష్ట్రలోనూ ముస్లిం రిజర్వేషన్లు అమలవుతున్నాయని గుర్తు చేస్తూ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేసిన తర్వాతే కిషన్ రెడ్డి మాట్లాడాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి వ్యక్తి మృతి?..

**కోవూరు**కోవూరు మండలం జాతీయ రహదారిపై తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బెంగళూరు నుండి విజయవాడకు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ముందు వెళ్తున్న లారీని అతివేగంతో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులను ఎక్కించే నాని అనే వ్యక్తి బస్సు క్యాబిన్లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. డ్రైవర్ కు, ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ప్రయాణికులను మరో బస్సులో విజయవాడకు తరలించారు.

## ఈసీ బీజేపీ ఎలక్షన్ చోర్ బ్రాంచ్

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈసీ బీజేపీకి పక్షపాతంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతపై అనుమానం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, ఈసీ “ఎలక్షన్ కమిషన్”లా కాకుండా పూర్తిగా ”బీజేపీ ఎలక్షన్ చోరీ బ్రాంచ్”గా మారిపోయిందని తీవ్రంగా విమర్శించారు.రాహుల్ గాంధీ తన ఆరోపణలకు మద్దతుగా యూట్యూబర్ అజిత్ అంజుమ్ బిహార్ ఓటర్ల జాబితాపై రూపొందించిన సిరీస్‌ను పోస్ట్ చేశారు. ఈ వీడియోలో, ఓటర్లకు సంబంధించిన వివరాలు తెలుసుకోకుండానే సంతకం చేసి జాబితా నుంచి తొలగిస్తున్న అధికారుల దృశ్యాలను చూపించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఇప్పటికే సుప్రీం కోర్టుకు చేరింది.అయితే, ఎన్నికల సంఘం తమ చర్యలను సమర్థించుకుంది. 22 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ ప్రత్యేక సవరణ ద్వారా అనర్హులైన ఓటర్లను తొలగిస్తామని ఈసీ చెబుతోంది. నకిలీ ఎంట్రీలను తొలగించి, చట్టం ప్రకారం ఓటు వేయడానికి అర్హులైన వారిని మాత్రమే జాబితాలో చేర్చుతామని ఈసీ ఇప్పటికే వాదించింది.తాజా ప్రకటనలో, బిహార్‌లోని మొత్తం 7.89 కోట్ల మంది ఓటర్లలో 6.99 కోట్ల మందికి పైగా ఓటర్లు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించినట్లు ఈసీ వెల్లడించింది. కేవలం 6.85 శాతం ఓటర్లు మాత్రమే పత్రాలను నింపాల్సి ఉందని, ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయడానికి ఇంకా 9 రోజుల సమయం ఉందని పేర్కొంది. ఇప్పటి వరకు 88.65 శాతం ఓటర్ల వివరాలను సేకరించినట్లు తెలిపింది. మరణించిన 1.59 శాతం మంది ఓటర్లు, రాష్ట్రం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయిన 2.2 శాతం మంది, ఒకరి కంటే ఎక్కువ ఓట్లు ఉన్న 0.73 శాతం మందిని గుర్తించినట్లు ఈసీ వివరించింది. ముసాయిదా ఓటర్ల జాబితాను 2025 ఆగస్టు 1న ప్రకటిస్తామని ఈసీ తెలిపింది. ఈ ప్రక్రియలో పాల్గొన్న ఓటర్లకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. తాత్కాలికంగా రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన వారు పేపర్ ప్రకటనల ఆధారంగా నేరుగా పత్రాలను సమర్పించి ఓటరు జాబితాలో చేరవచ్చని కూడా ఈసీ సూచించింది.
బిహార్ తరహాలోనే వచ్చే నెల నుంచి దేశవ్యాప్తంగా ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించేందుకు ఈసీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. విదేశీ అక్రమ వలసదారులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు ఈ ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసే అవకాశం ఉంది.

## నిర్లక్ష్యమే కారణం

బెంగళూరు: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జూన్ 4న జరిగిన విజయోత్సవ సభ సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన నివేదికలో స్పష్టం చేసింది. పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే భారీ సంఖ్యలో ప్రజలను ఆహ్వానించడం, చివరి నిమిషంలో నిబంధనలు మార్చడం గందరగోళానికి దారితీసిందని నివేదించింది. ఈ తొక్కిసలాటలో దురదృష్టవశాత్తు 11 మంది మృతి చెందారు.

**అనుమతి నిరాకరణను ఖాతరు చేయకుండానే ఆహ్వానాలు**

నివేదిక ప్రకారం, 2009 నాటి నగర ఉత్తర్వుల ప్రకారం, పబ్లిక్ ఈవెంట్లకు ముందుగా పోలీసుల నుంచి అధికారిక అనుమతి తీసుకోవాలి. అయితే, ఆర్సీబీ కేవలం పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చిందని, అనుమతి కోరలేదని ప్రభుత్వం తెలిపింది. అందుకే పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, ఆర్సీబీ ఆ విషయాన్ని పట్టించుకోకుండా తమ అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో విజయోత్సవ పరేడ్ గురించి పదేపదే పోస్టులు పెట్టింది.జూన్ 4న ఉదయం 7:01 గంటలకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లో మొదటి పోస్ట్ చేయగా, ఉదయం 8 గంటలకు మళ్లీ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. అదే రోజు 8:55 గంటలకు, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ వీడియో సందేశం ద్వారా బెంగళూరు వాసులను వేడుకలకు ఆహ్వానించారు. చివరి పోస్ట్ మధ్యాహ్నం 3:14 గంటలకు వచ్చింది, ఇందులో విజయోత్సవ ర్యాలీ విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం దాకా సాగుతుందని, ఉచిత పాస్‌లు లిమిటెడ్ ఎంట్రీలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అంతకుముందు పోస్టులను బట్టి ఈ ఈవెంట్‌కు అందరికీ ఉచిత ప్రవేశం అని ప్రజలు భావించారని నివేదిక వెల్లడించింది.

**భారీ రద్దీ, గందరగోళం, సమన్వయ లోపం**

ఆర్సీబీ చేసిన ఈ పోస్టులకు విపరీతమైన స్పందన లభించిందని నివేదికలో పేర్కొన్నారు. మొదటి పోస్ట్‌కు 16 లక్షలు, రెండవ పోస్ట్‌కు 4.26 లక్షలు, మూడవ పోస్ట్‌కు 7.6 లక్షలు, నాల్గవ పోస్ట్‌కు 17 లక్షల వ్యూస్ వచ్చాయి. అంచనాలకు మించి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు రద్దీ ఎక్కువగా ఉండగా, అదే సమయంలో నిర్వాహకులు అకస్మాత్తుగా పాసులు అవసరమని ప్రకటించారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్నవారు గందరగోళానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో వేడుక నిర్వాహకులు గేట్లు తెరిచే క్రమంలో తొక్కిసలాట జరిగిందని నివేదిక వివరించింది. ఆర్సీబీ, ఈవెంట్ నిర్వహణ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (కేసీఏ) మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ఈ ఘటనకు ప్రధాన కారణమని నివేదిక తేల్చి చెప్పింది. ఈ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం జూన్ 5న ఉన్నతాధికారులను సస్పెండ్ చేసింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య కమిటీని కూడా ఏర్పాటు చేసింది.ఈ నివేదిక నేపథ్యంలో, ఈ తొక్కిసలాట ఘటనకు బాధ్యులెవరు, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబడతాయి అనేది వేచి చూడాలి.

## 400 కోట్ల అక్రమాస్తులు !

శాఖలో పనిచేసిన ఆయన ఇంత భారీగా ఆస్తులు కూడబెట్టడంపై ఏసీబీ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. మురళీధరరావును అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి జైలుకు పంపారు. ఆయనను కస్టడీలోకి తీసుకుని మరింత విచారించే అవకాశముందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. ఈ దాడుల్లో కీలక పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ డీజీ విజయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మురళీధరరావు ఆస్తులన్నీ అక్రమార్జనతో కొనుగోలు చేసినట్లు నిర్ధారించారు. ఇంకా ఎటువంటి నిజాలు బయటపడతాయో వేచి చూడాలి.

## రిజర్వేషన్లపై ఉత్కంఠ

**ఐదు విడతల్లో ఎన్నికలు ఈసీ ప్రణాళికలు**

రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ఐదు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. వర్షాకాలం, శాంతిభద్రతల పరిస్థితి, గిరిజన ప్రాంతాలకు పోలింగ్ సిబ్బంది రవాణా, పోలింగ్ మెటీరియల్ తరలింపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. 2019లో ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించగా, అప్పుడు వేసవి కావడంతో అది సాధ్యమైంది.ప్రస్తుతం వర్షకాలం కావడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను అంచనా వేసి, ఈసారి ఐదు విడతల్లో నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఐదు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల పోలింగ్ సిబ్బంది, పోలీసుల తరలింపు సులువు అవుతుందని, పర్యవేక్షణలోనూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. వర్షాల వల్ల రవాణాకు, ఓటింగ్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయానికి వచ్చారు.

**ఎన్నికల వేడి: రాజకీయ పార్టీల వ్యూహాలు**

నోటిఫికేషన్ విడుదల్కెనప్పటి నుంచి పోలింగ్ వరకు దాదాపు 15 రోజుల సమయం అవసరం. 2019 ఎన్నికల సమయంలో ఒక్కో దశకు నాలుగు రోజుల విరామం ఇవ్వగా, ఈసారి రెండు నుంచి మూడు రోజులు మాత్రమే ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ల సమాచారం అందించిన తర్వాత, పోలీసు అధికారులతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటారు.మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ రెండు ఎన్నికలకు ఒకే రోజు పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ ఎన్నికలు రాష్ట్రంలో గ్రావిరీణ, మండల స్థాయిలో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి మార్గం సుగమం చేయనున్నాయి. హైకోర్టు ఆదేశాలతో సెప్టెంబర్ 30వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో, గ్రామీణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే.

# “రేవంత్ రెడ్డిని కోర్టుకు ఈడుస్తా!”



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ‘మీడియా చిట్‌చాట్’ పేరుతో రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలు “మర్యాద అనే పదానికి ఉన్న అన్ని హద్దులను చెరిపేశాయని” కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో తనను ఉద్దేశించి చేసిన అడ్డగోలు వ్యాఖ్యలు, ఆరోపణలపై గురువారం ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా నిప్పులు చెరిగారు. ఇకపై ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించిన కేటీఆర్, తనపై బురద జల్లుతూ చేసిన ప్రతి ఆరోపణకు రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించేలా కోర్టుకు ఈడుస్తానని స్పష్టం చేశారు.తనపై విషం చిమ్మడం రేవంత్ రెడ్డికి పరిపాటిగా మారిందని, కేవలం ముఖ్యమంత్రి కార్యాలయంపై ఉన్న గౌరవంతోనే ఇంతవరకు సంయమనం పాటించానని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ విషయంలో తనపై ఆరోపణలు చేయడమే తప్ప, ఎక్కడైనా కేసు నమోదైందా లేదా అణువంతైనా రుజువులున్నాయా అని నిలదీశారు. డ్రగ్స్ కేసులో ఆరోపణలు చేయడం కాదని, “దమ్ముంటే ఆధారాలు చూపాలని” ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. “దొంగచాటున వ్యాఖ్యలు చేసి దొడ్డిదారిన పారిపోవడం కాదని, ఆధారాలుంటే బయటపెట్టాలని” డిమాండ్ చేశారు. లేదంటే తనవి ఆధారంలేని, చౌకబారు, చిల్లర వ్యాఖ్యలని ఒప్పుకోవాలని పేర్కొన్నారు.

ఢిల్లీ చిట్‌చాట్‌పై కేటీఆర్ విసుర్లు: “హైదరాబాద్‌లో దమ్ములేక పారిపోయావు” “రేవంత్ రెడ్డీ.. హైదరాబాద్‌లో నాతో ముఖాముఖి చర్చించే దమ్ము, ధైర్యంలేక చిట్‌చాట్‌ల పేరుతో నాపై బురద జల్లేందుకు ఢిల్లీ పారిపోయావు” అని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చట్టం, న్యాయస్థానాల నుంచి తప్పించుకునేందుకు ఇలా పిరికితనంతో దొంగచాటుగా చిట్‌చాట్‌ల ద్వారా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నావని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చిల్లర వ్యాఖ్యలపై ఇప్పటివరకు ఓపిక పట్టామని, ఇక మీదట ఊరుకోబోమని స్పష్టం చేశారు.

**కోర్టుకు ఈడుస్తా:**

తనపై చేసిన ప్రతి ఆరోపణకు మూల్యం చెల్లించేలా కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తనపై చేసిన నిరాధార, నిందాపూర్వకమైన ఆరోపణలకు ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని లేదా పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరింత ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# కాలువలు ఇలా.. నీరు పారేదెలా..?

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:హుజూర్ నగర్ పట్టణం నుండి పంట పొలాలకు నీటిని తరలించే బూరుగడ్డ మేజర్ కాల్వ పరిస్థితి (టీచర్స్ కాలనీ)అధ్వానంగా తయారైంది. కాలువ మొత్తం కంప చెట్లతో నిండి నీరు ప్రవహించకుండా ఉంది. ఇదిలా ఉంటే గుర్తుతెలియని వ్యక్తులు పంట కాలువ కట్టను పూర్తిగా ధ్వంసం చేశారు. ఫలితంగా రైతులు తమ పంట పొలాలకు వెళ్లే పరిస్థితి కూడా కనిపించడం లేదు.



## -అధికారులు నిర్లక్ష్యానికి నిలువుటద్దం.



ముత్యాల బ్రాంచ్ ప్రధాన కాలువ పరిధిలో అనేక మేజర్లు ఆద్వానంగా ఉన్నాయని రైతులు ఆరోపిస్తు న్నారు. అనేక ప్రాంతాల్లో రైతులకు నీళ్లు అందించే డ్రాపులు, తూములు పూర్తిగా దెబ్బతిన్నట్టు రైతులు పేర్కొంటున్నారు. కాలువలు ఇలా ఉండడంతో ప్రభుత్వం నీరు విడుదల చేసినా కాల్వ చివరి వరకు నీరు అందని పరిస్థితి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

# ఎడమ కాలువ నీటి విడుదల ప్రకటన చేయాలి

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటి విడుదల ప్రకటన చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి కోరారు.గురువారం ఆయన ఒక ప్రకటనలో సాగర ప్రాజెక్టులో వానాకాలం పంటకు సరిపడా నీరు సమృద్ధిగా వచ్చిందని,ఇప్పటికే నియోజకవర్గంలో సాగరాయ కట్టు కింద సారయ్య భూములలో వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేసేందుకు బావులు,బోర్లు ఆధారం వున్న రైతులు నార్లు పోసుకున్నారని,ఎండలు తీవ్రంగా ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం దాపురించిందన్నారు.నార్లు పెరిగిపోతున్నాయని నాట్లు వేస్తే నీరందక పొలం ఎండిపోయే ప్రమాదం ఉందని,ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టామని రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రాజెక్టులోనేటికి నీరు 559 అడుగులకు చేరిందన,వెంటనే నీరు విడుదల చేసేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.



# మాస్టర్ మైండ్ ఈ టెక్నో స్కూల్ లో ఘనంగా బోనాల ఊరేగింపు

సదాశివపేట జూలై 17//మనప్రజాప్రతినిధి:సదాశివపేటలో ది మాస్టర్ మైండ్ ఈ టెక్నో స్కూల్లో ఆషాడ మాసం సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో బోనాల ఊరేగింపును డబ్బు చప్పులతో చిందులు వేస్తూ, అమ్మవారి పాటలతో డ్యాన్సులు చేస్తూ అంగరంగ వైభవంగా బోనాలను స్కూల్ నుండి గాంధీ చౌక్ మీదుగా అమ్మవారి గుడి వద్దకు బోనాల జాతరను చేయడం జరిగింది, తర్వాత అమ్మవారికి బోనాలను నైవేద్యాలను సమర్పించి స్కూల్ యజమాని ముక్కులు



తీసుకోవడం ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాని చైర్మన్ రాజు సంఘాని మరియు ప్రిన్సిపాల్ నవనీత సంతోష్ కుమార్ గారు స్కూల్ ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది స్కూల్ ప్రిన్సిపాల్ నవనిత సంతోష్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆషాడ మాసం బోనాలు తెలంగాణ రాష్ట్రంలో అంగరంగ వైభవంగా ప్రతి ఒక్క మందిరం నందు స్కూల్ నందు చేస్తున్నారు ఇలా చేయడం ద్వారా మన తెలంగాణ బోనాల పండుగ దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు ఆనందంగా చెప్పడం జరిగింది.

# సమయాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని సాధించాలి

కొత్తపల్లి, జూలై 17 (మన ప్రజా ప్రతినిధి ):విద్యార్థులు తమకు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యం సాధించాలని, ప్రతి ఒక్కరికీ రోజుకు 24 గంటల సమయమే ఉంటుందని, కానీ ఆ సమయంలో ఎవరైతే తమ లక్ష్యం కోసం కృషి చేస్తారో వారే జీవితంలో ఎదుగుతారని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా అన్నారు. విద్యా శాఖ కార్యక్రమాల అమలు ను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె బుధవారం రాత్రి మరికల్ కస్తూర్బా పాఠశాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి సందర్శించారు. గురువారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజక వర్గంలోని కొత్తపల్లి మండలం నిడ్జింత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని విద్యార్థులతో కలిసి వారూ తిన్నారు. అల్పాహారం బాగుందని హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ సభ్యులను ఆమె అభినందించారు. పాఠశాలలో అల్పాహారం అందిస్తున్నందున విద్యార్థుల సంఖ్య ఎంత పెరిగిందని పాఠశాల హెచ్ ఎం ను అడిగారు. 80 నుంచి 90 శాతం పెరిగిందని హెచ్ ఎం సమాధానం ఇవ్వడంతో వందశాతం పెరగాలని ఆమె సూచించారు. తర్వాత అక్కడే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత (తే /ఇ మీడియం) పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజక వర్గంలో అందిస్తున్న అల్పాహారం పథకాన్ని విద్యార్థులు వినియోగించుకుని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. రోజూ పాఠశాలకు రావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులందరూ చాలా చురుకుగా ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపిస్తున్నారని చెప్పారు. అందరూ ఇష్టంతో కష్టపడి చదివితే వచ్చే పదేళ్లలో మీలోనే కొందరు డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, కలెక్టర్, ఎస్పీ అవుతారని ఆమె తెలిపారు. ఏమి కావాలో ఇప్పుడే నిర్ణయించుకుని ఆశయం వైపు వెళ్లాలని సూచించారు. కొందరు 24 గంటల్లో పది గంటలు నిద్ర పోతారు.. మరికొందరు 5 గంటలు టీవీ చూస్తారు.. కానీ 24 గంటలు ఆశయ సాధన కోసం కృషి చేసే వాళ్లే వృద్ధిలోకి వస్తారన్నారు. ముఖ్యంగా పెద్దలు, ఉపాధ్యాయుల మాట వినాలని చెప్పారు. ప్రస్తుత నారాయణ పేట ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ 15 సంవత్సరాల క్రితం జనగామ జిల్లా నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్నారని, మీలాగే ప్రభుత్వ బడిలోనే ఇలాగే ప్రార్థనలో నిలబడే వారని, కానీ ఇప్పుడు ఐ ఏ ఎస్ అయ్యారని ఆమె తెలిపారు. సంకల్పం ఉంటే సాధించ గలరన్నారు. అర్జునుడు పక్షి కన్ను పై బాణం గురి పెట్టిన కథను ఈ సందర్భంగా యోగితా రాణా విద్యార్థులకు ఉదాహరిస్తూ తెలిపారు. విద్యార్థులు కూడా తమ లక్ష్యంపై గురి పెడితే ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ లా ఐ ఏ ఎస్ సాధించ వచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వారంలో ఒక రోజు మోటివేషన్ చేస్తూ విద్యార్థులతో ఇంట్రాక్ట్ అవ్వాలని ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ కు సూచించారు. తర్వాత ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇక్కడి పాఠశాలను, విద్యార్థులను చూస్తుంటే తనకు స్కూల్ డేస్ గుర్తు వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఐ ఏ ఎస్ కావడానికి తానే ఒక ఉదాహరణ అన్నారాయన. 2047 వరకు మీరంతా గొప్ప గొప్ప స్థాయిల్లో ఉంటారనీ, ఉండాలని ట్రైనీ కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి,కలెక్టర్, కడ అధికారి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యంగ్ ఓరియంటేషన్ లో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన రోల్ ప్లే కన్వర్జేషన్ ను పరిశీలించారు. ఐదో తరగతి విద్యార్థులకు స్వయంగా ముఖ్య కార్యదర్శి యోగితా రాణా లెట్ బీ ఫ్రెండ్స్ అనే ఆంగ్ల పాఠాన్ని బోధించారు. వారి విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. పక్కన గదిలో ఎఫ్ ఎల్ ఎన్ ఏ ఎక్స్ ఎల్ -1 డిజిటల్ క్లాస్ ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్ వాడుతున్నారా లేదా ? అని ప్రత్యేకంగా చూడాలని, వారంలో ఒకరోజు పాఠశాలకు వెళ్ళి గంట పాటు టీచర్ బోధించే ఆంగ్ల పాఠాన్ని పర్యవేక్షించాలని డీఈఓ గోవిందరాజులును ఆమె ఆదేశించారు. చివరగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ అధికారులతో గంట పాటు విద్యా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై గంట పాటు సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, జాయింట్ డైరెక్టర్లు వెంకట నరసమ్మ, మదన్, ఆర్జెడి విజయలక్ష్మి, తహసిల్దార్ జయ రాములు పాఠశాల హెచ్ ఎం తదితరులు పాల్గొన్నారు.



## -రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా

# హోంగార్డు కుటుంబానికి 38 లక్షల ప్రమాద బీమా

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు గంటా నరేష్ కుమార్ కుటుంబానికి యాక్సెస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము 38 లక్షల రూపాయల చెక్కును ఆయన భార్య నాగరాణికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ సురేష్, హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. బంక శ్రీను, ఇ వెంకటేశ్వర్లు,డి రవిబాబు, సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు



# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్లో శ్రీ చైతన్య, నేరేడుచర్ల విద్యార్థుల హవా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ టాలెంట్ టెస్ట్ 2025లో ద్వితీయ బహుమతి సాధించిన శ్రీ చైతన్య పాఠశాల, నేరేడుచర్ల బ్రాంచ్ విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు ఇటీవల జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్లో ప్రభంజనం సృష్టించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమెరికాలోని ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి “ఎంబార్ గ్లో” ప్రాజెక్టు అందుకోవడం హర్షనీయమని ఈ ప్రాజెక్టును విజయవంతంగా సాధించిన విద్యార్థులు ఏ జాన్ పాల్, ఎం హర్షిత్ వర్మ, ఏ శశాంక్, ఆర్ లక్ష్మీదీపక్, టి పార్థు, డి సాత్విక్ రెడ్డి, జి షణ్ముఖ్తేజ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ సార్ మరియు శ్రీవిద్య మేడం ఏజిఎం సుజిత మేడం, కోఆర్డినేటర్ వెంకట్ సార్, ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ గారు, డీన్ విజయకృష్ణ సార్, నాసా ఇన్చార్జి శ్రీదేవి మేడం, విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఎన్నో బహుమతులను సాధించి తల్లిదండ్రులకి గురువులకి సమాజానికి మంచి పేరు తేవాలని కోరారు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# సాధారణ కాన్పు వల్ల తల్లికి క్షేమం,బిడ్డకు రక్ష

పాడుబంగ్లా జూలై-17 మనప్రజా ప్రతినిధి : జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు చాలా తేలికగా చక్కగా చేయడం, మొదలు పెట్టామని డాక్టర్ సభ అన్నారు. అంతేకాకుండా తల్లికి సాధారణ కాన్పు వలన తల్లికి క్షేమం బిడ్డకు రక్ష.తల్లి బిడ్డల సంక్షేమం మన ప్రధాన ధ్యేయం అని ప్రతి ఒక్కరూ సాధారణ ప్రసవాలని ప్రోత్సహించాలనీ పిలుపునిచ్చారు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 15 శాతం సిజేరియన్లు అవసరమవుతాయనీ, మరియు కొన్ని ఆసుపత్రులలో 50-70 శాతం ఆపరేషన్లు జరుగుతున్నాయి. చాలా మంది వైద్యులు శుభ సమయాల్లో





పిల్లలను ప్రసవించాలని మరియు నొప్పి లేకుండా ఆపరేషన్లు చేయాలని అడుగుతున్నారు. మొదటి డెలివరీ జరిగితే, రెండవ డెలివరీకి కూడా అదే పరిస్థితి కనిపిసు దీనిని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తున్నాయనీ, పేదలు ఎక్కువగా జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారన్నారు. ఇక్కడి వైద్యులు మరియు పర్యవేక్షకులు ఒకే రోజు రెండు సాధారణ ప్రసవాలు చేయడానికి (మంగళవారం రాత్రి) చొరవ తీసుకున్నారు. తరిగోపుల గ్రామానికి చెందిన మహాలక్ష్మి ఒక అబ్బాయికి, జూపాడుబంగ్లాకు చెందిన గౌతమి ఒక అమ్మాయికి జన్మనిచ్చింది. తల్లులు మరియు వారి పిల్లలు, ఇద్దరూ కూడా ఆరోగ్యంగా ఉన్నారనీ,నవజాత శిశువులకు టీకాలు కూడా వేయించామన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యశాల డాక్టర్- గంగాధర్, డాక్టర్-సభా లు మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్.వెంకటరమణ సూచనల మేరకు జూపాడుబంగ్లా పిహెచ్‌సికి వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. సాధారణ ప్రసవాల ద్వారా తల్లికి శిశువు మరణాల రేటు తగ్గుతుందనీ, తల్లి డెలివరీ అయిన వెంటనే మెలకువగా ఉంటుంది. గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు వారిని శారీరకంగా మరియు మానసికంగా సిద్ధం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు చిన్న చూపు ఉంటుందని, వాటికి దూరంగా ఉండాలని వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని వారు అన్నారు. ప్రజలు తమ అపోహలను వదులుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకుంటే, తల్లులు మరియు పిల్లలు మంచి ఆరోగ్యంతో పాటు ఉచిత వైద్య సేవలను పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో ప్రసవించిన మహిళలు మాట్లాడుతూ, వైద్యులు సాధారణ ప్రసవాలు చేస్తామని చెప్పినప్పుడు తాము మొదట్లో భయపడినట్లు అన్నారు. కానీ డాక్టర్ సభా మరియు నర్సులు అనేక సూచనలు ఇచ్చారు. ప్రసవ బాధను ఎలా ఎదుర్కోవాలో వారు ఆమెకు తెలియజేసి,తగు సూచనలు ఇచ్చి ప్రసవం సజావుగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇద్దరు మహిళల ప్రసవానికి సహకరించిన డాక్టర్ సభా, వైద్య సిబ్బంది నరసింహులు హరిప్రియ, వెంకట రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు ప్రభావతి, అనూషలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము...





ప్రజా ప్రతినిధి శ్రీ కాళహస్తి నియోజకవర్గం : పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 53 వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, మహేష్, గంధం శ్రీను,మనీ, నవీన్, రమేష్ బాబు, ముని చంద్ర, యాసిన్ భాష, చందు, ప్రభాకర్, రాజా,ముని కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సొంత గ్రామంలో తొలి అడుగు కార్యక్రమం...

ప్రజా ప్రతినిధి శ్రీ కాళహస్తి నియోజకవర్గం : శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశానుప్రకారం. .సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నారాయణపురం, ఊరందరు.యస్.టి. కాలనీ. గ్రామ పంచాయతీ పరిధిలో పర్యటించి కూటమి ప్రభుత్వం యొక్క పాలన గురించి ప్రజల కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్షింతల కృష్ణయాదవ్,లిరంగినేని చెంచయ్య నాయుడు, బత్తి రెడ్డి ,కామేష్ యాదవ్,జగదీశ్వర్ రెడ్డి, కృష్ణం నాయుడు ఆర్ సుభాషిని, హరికృష్ణ, వెంకటముని, తిరుపాలు, వెంకట ముని రెడ్డి,, పెంచలయ్య, రంగారావు, ధర్మారెడ్డి, ఎస్ కె అల్లాబక్షు రాంబతెయ్య. తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు

మనప్రజాప్రతినిధి //కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచినపేట గ్రామంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో గురువారం రోజు జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచినపేట గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామంలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి సోడాలలో సుమారుగా 4,000/- ల రూపాయల విలువ గల గుడుంబాను, 15,000/- రూపాయల విలువ గల మద్యం బాటిళ్లను, 3500/- రూపాయల విలువ గల గుట్కాలను సీజ్ చేయడం





జరిగిందని డిఎస్పీ వెల్లడించారు. సరిగ్గా పత్రాలు లేని 65 వాహనాలకు 8900/- రూపాయల జరిమానాను విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వం నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాని నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందిక పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రెయిన్బో స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు

సదాశివపేట జూలై 17 (మన ప్రజాప్రతినిధి) : సంగారెడ్డి జిల్లా మండలం సదాశివపేట పట్టణంలోని రెయిన్బో స్కూల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ సాంస్కృతికి సూచిక బోనాల పండుగ కావున ఆషాడంలో బోనాలను అమ్మవారికి సమర్పించడం వల్ల మంచి జరుగుతుంది అలాగే విద్యార్థులు ఆటపాటలతో పోతురాజుల విన్యాసాలతో సంతోషంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రెయిన్బో స్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణలత కృష్ణవేణి మమత విజయ ప్రవళిక మమత శివాని విద్యార్థులు పాల్గొన్నారు



# ఎఫ్ పి ఓ రైతులకు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుంది

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 17 జులై : ఇల్లంతకుంట ప్రాథమిక సహకార సంఘంలో దీర్ఘకాలిక (కర్షక మిత్ర) క్రింద రుణాలు 13 మంది రైతులకు ? 86,00,000 లక్షలు చెక్కులను పిఎసిఎస్ చైర్మన్ గొడుగు తిరుపతి అందజేశారు. స్వల్పకాలిక రుణాల (పంట రుణాలు)కింద 50 లక్షలు రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఎఫ్ పి ఓ రైతు ఉత్పత్తి సంస్థగా గుర్తింపు రావడానికి అహర్నిశలు కృషి చేసిన



సీఈవో చిట్టి రవీందర్ రెడ్డిని సిబ్బందిని అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సత్కారం చేశారు. రైతు ఆర్థికంగా ఎదగడానికి ఎఫ్ పి ఓ దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ గజ్జల సత్తయ్య, సీఈవో చిట్టి రవీందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# భవిత జూనియర్ కళాశాలలో ఘనంగా బోనాల సంబరాలు

సదాశివపేట జులై 17//మనప్రజాప్రతినిధి:బోనాల పండుగను పురస్కరించుకొని స్థానిక సదాశివపేట భవిత జూనియర్ కళాశాలలో గురువారం నాడు ఘనంగా బోనాల సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ బోనాల పండుగ అనేది తెలంగాణ సంస్కృతికి సూచిక అని ఈ పండుగ వల్ల విద్యార్థులలో తెలంగాణ సంస్కృతి ఆచారాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకే ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బోనాల సంబరాలను నిర్వహిస్తున్నాం అలాగే భవిత కళాశాల నుండి పురవీధుల గుండా దుర్గా భవాని మాతకు బోనాలను సమర్పించుకోవడం జరిగింది పోతురాజుల విన్యాసాలు విద్యార్థుల ఆటపాటలతో సంతోషంగా ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగినది అని ఇది మన తెలంగాణ ఆచారమని పేర్కొన్నాడు ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి అధ్యాపకులు మల్లేశం వీరన్న చారి గోపాల్ నీలోపత్తురెడ్డి కృష్ణ సుజాత సంతోషి విజయలక్ష్మి ఉమారాణి తేజస్విని మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# నర్సుల శిక్షణలో కమ్యూనిటీ వైద్యశాల




మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :వైకల్యాలను నయం చేయడానికె ఫిజియోథెరపీ చికిత్స అని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సురేఖ చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఫిజియోథెరపీ చికిత్స,పరికరాల వినియోగంపై ఆమె నర్సులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టు సురేఖ మాట్లాడుతూ ఫిజియోథెరపీ శిక్షణ భౌతిక చికిత్స అన్నారు. కదలలేని స్థితిలో ఉన్న అవయవాల కదలికలను మెరుగుపరచడానికి ఇది ఒక వైద్య విధానం అన్నారు. ఫిజియోథెరపీ చికిత్స వల్ల శారీరక పనితీరును పెంచవచ్చునన్నారు. ఇందులో ప్రధానంగా శరీర నిర్మాణ శాస్త్రం,శరీరధర్మ శాస్త్రం అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. దీంతోపాటు మనస్తత్వ శాస్త్రం,సామాజిక శాస్త్రం తదితర అంశాలపై అధ్యయనం అవసరమన్నారు. ఫిజియోథెరపీ చికిత్స ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంబంధిత స్టాఫ్ నర్స్ లకు శిక్షణ ఇస్తున్నట్టు గుర్తు చేశారు. ఇందులో భాగంగానే బుచ్చినాయుడు కండ్రిగ,ఏంపేడు, కోవనూరు,వరదయ్యపాలెం,దాసుకుప్పం, పిచ్చాటూరు,చిన్నపాండూరు తదితర ఆరోగ్య కేంద్రాలకు ఫిజియోథెరపీ పరికరాలను పంపిణీ చేసినట్టు వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. రెండో రోజు శిక్షణలో 7 మంది స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు

# ఇంక్యూ బేషన్ సెంటర్ ప్రారంభించిన కేంద్రమంత్రి



ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం : ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి ఐఐటీ క్యాంపస్ లో ఏర్పాటుచేసిన కామన్ ఇంక్యుబేషన్ సెంటర్ ను కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాస్వాన్ జి వర్చువల్ పద్ధతిలో నేడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఐఏఎస్. కేంద్ర ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి దేవే స్ దేవాల్ ఐఏఎస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి ఐఎఫ్ఎస్. మరియు ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె ఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సెంటర్ చిత్తూరు మరియు తిరుపతి జిల్లాలోని యువత మరియు గ్రామీణ పారిశ్రామికతకు ప్రోత్సాహంగా నిలవనుంది. ముఖ్యంగా టమోటా మామిడి వంటి పంటల ప్రాసెసింగ్ మరియు వ్యాల్యూ ఎడిషన్ పై దృష్టి సాధించి ఆహార ప్రాసెసింగ్ రంగంలో స్టార్ట్ అప్స్ కు మద్దతు ఇవ్వడం లక్ష్యం. ప్రొఫెసర్ కె ఎస్ సత్యనారాయణ స్వాగతభాషణంలో మాట్లాడుతూ ఈ ఇంక్యుబేషన్ సెంటర్ వలన చిత్తూరు తిరుపతి జిల్లాల అభివృద్ధికి తోడ్పడేలా గ్రామీణ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం లభించునుంది. ఇప్పటివరకు ?3, 95 కోట్ల వ్యయం జరిగింది ఇందులో?2,75 కోట్లు మో ప్పి ద్వారా మరియు?1,20 కోట్లు ఐఐటి తిరుపతి నిధుల నుంచి ఖర్చు చేయబడింది. ఇంకా?60, లక్షలు అవసరం ఉంది ఆంధ్రప్రదేశ్కు సమగ్ర సదుపాయాలతో కూడిన సిఐసి అందించడానికి ప్రభుత్వ సహకారం కోరుతున్నాము. అని తెలియజేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పస్వాన్ జి కీలక ప్రసంగం చేశారు ఆహార ప్రాసెసింగ్ రంగంలో విలువ వృద్ధి పారిశ్రామికతను ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వం చాలా ప్రాధాన్యతిస్తుంది. ఐఐటి తిరుపతి మొప్పి సహకారంతో ఏర్పాటుచేసిన సీఐసీ ఒక ఆదర్శ ప్రాజెక్టుగా నిలుస్తుంది ఇది ఆత్మ నిర్భర్ భారత్ మరియు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంది ఐఐటీ డైరెక్టర్ మరియు రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి అందించిన ప్రతిపాదన పై సానుకూలంగా స్పందిస్తూ పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇస్తున్నాము అని తెలిపారు.. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్రం మన ప్రాంత యువత మరియు రైతులకు మార్గదర్శకంగా ఉపాధి అవకాశాలను కలిగించేదిగా మారుతుంది. చిత్తూరు తిరుపతి జిల్లాలలో తోటల వ్యవసాయం మరియు ఆహార ప్రాసెసింగ్ అవసరాలపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ స్థాయి సలహా మండలి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముప్పి అధికారులు వర్చువల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఐఐటి తిరుపతి ప్రొఫెసర్లు.. సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దక్షిణ ఆంధ్రప్రదేశ్లోని ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని ముందుకు నడిపించేందుకు యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ఒక గొప్ప మైలురాయిగా నిలిచిందని అన్నారు.

# మా బడి మాకే కావాలి...



ప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి నియోజకవర్గం :శ్రీకాళహస్తి మండలం, తిరుపతి జిల్లాలోని వేడం గ్రామ పంచాయతీ పరిధిలో గల వేడం ఎస్.టి. కాలనీలోని పాఠశాలను, పాఠశాల విలీనం అనే నెపంతో అదే ప్రాంతంలో ఉన్న బి.సి. కాలనీలోని పాఠశాలతో విలీనం చేయడం జరిగింది. ఈ విలీనం కారణంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్ళి రావడానికి ఉన్న మార్గంలో చెరువులు ఉన్నాయి. గత వర్షాకాలంలో ఈ చెరువులు తెగి, నీరు రోడ్డుపైకి వచ్చింది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ, పాఠశాల విలీనం చేసేశామని, ఏమీ చేయలేమని తెలిపారు. చిన్న పిల్లలు మూడున్నర కిలోమీటర్ల దూరం నడిచి పాఠశాలకు వెళ్లి తిరిగి రావలసి వస్తుంది. నూరు సంవత్సరాల చరిత్ర కలిగిన పాఠశాలను ఎత్తివేసి, అటవీ ప్రాంతంలో ఉన్న పాఠశాలతో విలీనం చేశారు. గ్రామ ప్రజలు కలెక్టర్ ఈ విషయం గురించి ప్రశ్నించగా, మీ మంచి కోసమే చేశామని కుంటి సాకులు చెప్పారు. “మా బడి మాకే కావాలి” అని గతంలో కూడా గ్రామ ప్రజలు తెలియజేశారు. శ్రీకాళహస్తి ఎం.ఈ.ఓ. , కలెక్టర్ మీ మీద కేసులు పెట్టమని బెదిరించారని గ్రామ ప్రజలు ఆరోపించారు. అయినప్పటికీ, మా పాఠశాలను వదులుకోవడానికి మేము సిద్ధంగా లేమని, “మా పాఠశాల మాకే కావాలి” అంటూ గ్రామ ప్రజలు నిరసన తెలియజేస్తున్నారు.

# విద్యార్థులకు షూస్ పంపిణీ




మునిపల్లి జూలై 17//మనప్రజాప్రతినిధి: మేల సంఘం గ్రామం మునిపల్లి మండలంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా గ్రామస్తులు మాజీ వార్డు మెంబర్ అయినటువంటి శ్రీ వీర్ శెట్టి ఆధ్వర్యంలో 53 మంది విద్యార్థులకు బ్లాక్ షూస్ మరియు సాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ భీమ్ సింగ్ మాట్లాడుతూ గ్రామస్తుల యొక్క పెద్ద మనసును వీరిశెట్టి గారి యొక్క దాన గుణాన్ని ఔన్నత్యాన్ని పొగడడం జరిగింది. విద్యార్థులంతా కూడా గ్రామస్తులు అందించిన సహకారాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకుంటూ పాఠశాల యొక్క పేరును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాఠశాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా తామంతా ముందుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీ కొమ్మగల శ్రీనివాస్ , ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ చేసినటువంటి శ్రీ పడమటి నాగిశెట్టి , గ్రామస్తులు బాల్ రెడ్డి , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శశికళ మేడమ్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రమాదేవి , మరియు ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం అంతా కూడా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన కోలఆనంద్.....

మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం:నూతనంగ ఎన్నికైన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుకి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ





రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది. మీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలనిబీ ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం మీరు చేసే కృషి విజయవంతం కావాలని కోరుకుంటున్నాను.

# సత్తుపల్లి పట్టణంలో మంత్రి పొంగులేటిని కలిసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు



సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ జూలై 17 :ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగలిటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు జాజిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ మంత్రి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ వ్యవసాయ కార్మికుల పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలని తెలియజేశారు .వెంటనే మంత్రి తప్పకుండా తొందరలోనే అన్ని సమస్యలు పరిష్కారం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు జాజిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ మంత్రి పొన్నం

-గ్రామానికి బస్సు సౌకర్యం
-విద్యార్థుల భవిషత్తే ప్రభుత్వ లక్ష్యం
-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ : నేటి బాలలే రేపటి పౌరులై ఎదుగుతున్న విద్యార్థుల భవిష్యత్ ను ఉదేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కూమర్, గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మం, సిద్దిపేట జిల్లా ఐ ఎన్ టి యూ సి అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రుపల మల్లేశంలు జప్తి నాచారం గ్రామా విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ చూపి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు దృష్టికి



తీసుకుపోవడంతో గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామానికి బస్సు సౌకర్యం కలిపించి, సిద్దిపేట ఆర్ టి సి డిపో మేనేజర్ రఘు, రూట్ ఆఫీసర్ బాలకృష్ణలతో కలిసి విజయ్ కూమర్ బస్సు ను ప్రారంభించారు. ఈ బస్సు ప్రతి రోజు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు సిద్దిపేట నుండి జప్తి నాచారం చేరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మా కమిటీ సభ్యులు ముస్త్యాల కిషన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్త్యాల నర్సిములు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎర్రం రవీందర్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జులై 17 :కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఆద్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరిన మక్కరాజ్ పెట్ గ్రామానికి చెందిన ఏర్రం రవీందర్ గుప్తా,ఈ కార్యక్రమం లో స్టాలిన్



నర్సిములు, మాజీ ఎఎంసి చైర్మన్ రజనకూ ప్రవీణ్ కుమార్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, అయిత పరంజ్యోతి, నదీమ్, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసింది..?

శ్రీకాకుళంజిల్లా//ఆమదాలవలస ప్రజా ప్రతినిధి దినపత్రిక:కూటమి ప్రభుత్వం దగా పాలనను ప్రజలు ఎండగట్టాలి..!సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ...?పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...సరుబుజ్జిలి మండలం లో డాక్టర్ చింతాడ రవికుమార్ ఘాటు విమర్శలు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ప్రజలకు వంచన చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకిదించిందని , వైసీపీ నాయకులు డాక్టర్ చింతాడ రవికుమార్ విమర్శించారు.




సరుబుజ్జిలి మండలో గురువారం జరిగిన మండల స్థాయి వైసిపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా హామీలను కూటమి ప్రభుత్వం గాలిలో కలిపిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీలతో అన్ని వర్గాల ప్రజలను ఉద్యోగులను కార్మికులను రైతులను నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి తాండవిస్తుందని భూకబ్జాలు పెరిగిపోయాయని ప్రభుత్వ నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తున్న వారిని తప్పుడు కేసులను బనయిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూ కబ్జాలు దోపిడీ దౌర్జన్యాలు పెరిగిపోయాయని ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తూ నిరంకుశంగా పాలన సాగించి అణచివేత చర్యలను కొనసాగిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపి కార్యకర్తలు అభిమానులు గ్రామాల్లో వైసిపి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలోసరుబుజ్జిలి మండల వైసిపి అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు , జెడ్పీటీసీ సభ్యులు నాగేశ్వరరావు, రావాడ రవి ప్రకాష్ బద్రి రామారావు అప్పలనాయుడు తదితర ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు టేబులు పంపిణీ

మనప్రజాప్రతినిధి//17 7 2025 గురువారం: తిరుమలగిరి మండలంలోని తొండ ప్రభుత్వ పాఠశాలలోనే ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని విజ్ఞాన భారతీయ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ గౌతమ్ రావు అన్నారు వి బి ఐ టి కళాశాల చెందిన పలువురు విద్యార్థులు ట్రీట్ అవసరమైన అవసరాలను గుర్తించి రెండు లక్షల రూపాయల విలువైన సైన్స్ ల్యాబ్ వస్తువులు కంప్యూటర్ టేబుల్స్ సౌండ్ సిస్టం సీసీ కెమెరాలను గురువారం




పాఠశాలకు అందించారు ఈ సందర్భంగా గౌతమ్రా మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత ఉండాలని యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు ప్రభుత్వ పాఠశాలను యువత బలోపేతం చేయాలని కోరారు. గ్రామాలలో అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి చెందుతాయని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థులు యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ శాంతయ్య హైదరాబాద్ డిప్యూటీ డిఈఓ గాజుల శ్రీనివాస్ స్వరూపా రాణి పోతులయ్య స్నేహ రెడ్డి బాలాజీ ఎన్ శాతవాహనరావు రామాంజనేయ సోమనారాయణ వినోద రావు పుల్లయ్య వెంకన్న లక్ష్మయ్య ఎస్ఎంసి చైర్మన్ మేడా అనిత ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభంజన్ యాదవ్ మృతికి

## బీసీ హక్కులసాధన సమితి తీవ్ర సంతాపం

హైదరాబాద్( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) : ఘన నివాళు లర్పించిన బీసీ నేత ధనుంజయ నాయుడు సామాజిక తెలంగాణ సాధన సమితి వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందడం బీసీ ఉద్యమానికి తీరని లోటని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారంనాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో విడుదల చేసిన సంతాప ప్రకటనలో.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన సందర్భంగా జేఏసీలో పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి కాలం తెలంగాణ సాధన కోసం కృషి చేసిన మహా మేధావి అని, బీసీల ఐక్యత కోసం బీసీల అభ్యున్నతి కోసం బీసీ హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశాడని ఆయన గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావాల్సిన సామాజిక ఆర్థిక రాజకీయ వాటాలు సాధించడమే ఆయనకు ఇచ్చే గొప్ప



నివాళి అని, ఇప్పుడు తెలంగాణ వ్యాపితంగా ఎగిసి పడుతున్న అస్తిత్వ ఉద్యమాలు పతాక స్థాయికి చేరడానికి ప్రభంజనం యాదవ్ చేసిన కృషి మరువలేనిదని, బీసీలకు దక్కాల్సిన 50% విద్య వైద్యం ఉపాధి మరియు రాజకీయ రిజర్వేషన్ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో బీసీ మేధావులు ఏకం చేసి వారందరినీ ఉద్యమాల బాట పట్టించి బీసీ ఉద్యమానికి ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని ఆయన మృతికి జోహార్ అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# వేతనాలు చెల్లించకపోవడంతో నిరసన తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్లు

మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జులై 17 : తెలంగాణ రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్స్,యూనియన్,పిలుపుమే రకు చేగుంట లో ఎంపీడీవో చిన్నారెడ్డికి మూడు నెలల వేతనాలు రాని కారణంగా వారాంతపు మీటింగ్ ను బహిష్కరిస్తూ ఎంపీడీవో కి మెమోరాండం ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వై. మాణిక్యం ఉపాధ్యక్షులు వి. వెంకటేశం ఫీల్డ్



అసిస్టెంట్లు శ్రీనివాస్ రెడ్డి ,సత్తయ్య, స్వామి, రాజా గౌడ్ ,యాదగిరి ,రామస్వామి, బాబయ్య, ఆంజనేయులు, కృష్ణమూర్తి ,కుమార్, లక్ష్మి, ఏసుమని,సీనియర్ మేట్స్,పాల్గొన్నారు

# మల్లూరు కుటుంబాన్ని పరామర్శించిన సీపీఎం నేతలు.!

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జులై 17 :సత్తుపల్లి,,జూలై17,మన ప్రజాప్రతినిధి న్యూస్: సీనియర్ జర్నలిస్టు,సీపీఎం అనుబంధ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, తెలుగుదేశం సీనియర్ నేత మల్లూరు మోహన్ రావు ల తండ్రి మల్లూరు వెంకట సత్యనారాయణ ఈ నెల 09 న అనారోగ్యంతో మరణించిన విషయం పాఠకులకు విదితమే.అట్టి విషయం తెలుసుకున్న సత్తుపల్లి పట్టణ సీపీఎం కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు,డివిజన్ నాయకులు రావుల రాజబాబు,పాకలపాటి ఝాన్సీ,మోరంపూడి వెంకటరావు లు గురువారం సత్తుపల్లి పట్టణంలోని విద్యానగర్ రోడ్డు లో గల మల్లూరు నివాస గృహంలో చంద్రశేఖర్,మోహన్ రావు లను వారి తల్లి పద్మావతి ను పరామర్శించారు.మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మనోధైర్యాన్ని కల్పించారు.ముందుగా ఏం.వి.ఎస్.ఎన్. చిత్ర పటానికి పూలమాల,పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

